# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డేలు..

**జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్..**



ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్): స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మండల కార్యాలయాల్లో గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు అడిగితెలుసుకున్నారు. 2లో..

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం, 6 ఆగస్టు 2024 పేజీలు : 4

# రైతు సంక్షేమమే ధ్యేయం



- 'సీతారామ' మూడు పంపు హౌస్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే ప్రారంభం..
- వైరాలో రైతాంగ సదస్సు రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుంది..
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో..

ఖమ్మం/వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న వ్యవసాయ రైతాంగ సదస్సు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ స్థలాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ లను ప్రారంభించి రైతులకు అంకితం చేస్తారని తెలిపారు.



## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం వైరా (అక్షరంన్యూస్):** ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి వైరాలో ముఖ్యమంత్రి సభకు నిర్దేశించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వైరాలో సభ చేపట్టనున్నట్లు తెలిపారు. భద్రత, పార్కింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెలీప్యాడ్, బ్యారీకెటింగ్, డయాస్ కు సంబంధించి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా తహశీల్దార్ కార్యాలయములో అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన విషయమై సూచనలు చేశారు. సభాస్థలి లెవలింగ్, చెత్త తొలగింపు పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సభాస్థలికి వెళ్లుటకు గుర్తించిన రోడ్ల లెవలింగ్, ఏర్పాటు పనులు మిగతా2 లో..

# విష పురుగు కరిచి ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత

**వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు**






2లో..

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పి వి రంగారావు బాలికల గురుకుల విద్యాలయంలో విష పురుగు కరిచి ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా వరంగల్ గాంధీ అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం గురుకుల ఇంఛార్జీ ప్రిన్సిపాల్ ఆఫ్రిన్ సుల్తానా తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం పురుగు కరిచిందని విద్యార్థినులు చెప్పగా నర్సింగ్ ఆఫీసర్ ప్రథమ చికిత్స చేసారు. రాత్రి సుమారు 9 గంటలకు దురదతో పాటు మంట ఉందని మరోసారి చెప్పడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు.

# రుణమాఫీ ఫలాలు రైతులకు చేరేలా పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రెండు విడతల్లో 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ
- రైతు రుణ లక్ష్యాలను 100% చేరుకోవాలి
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమ అమలు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- యువతకు మరింత మెరుగ్గా స్వయం ఉపాధి కల్పన కు చర్యలు
- రైతు రుణమాఫీ, ఇందిరా మహిళా శక్తి, తదితర అంశాల పై బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో



# రైతు సంక్షేమమే ధ్యేయం...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వలన లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు గోదావరి జలాలు రావటం వలన ఈ ప్రాంత రైతాంగం భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. రైతు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై వైరా నియోజకవర్గ కేంద్రంలో భారీ స్థాయిలో వ్యవసాయ శాఖ చేస్తున్న సంక్షేమ పథకాలపై రుణమాఫీ పై సంబరాలు జరుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఈ రైతాంగ సదస్సు రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఈ సభకు లక్ష మంది పైగా రైతులు ప్రజలు హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులు జాతీయ రాష్ట్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అధికారులు, వైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, కట్ల రంగారావు, పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, పాలేటి నరసింహారావు, పొదిలి హరినాథ్, పణితి శ్రీను, బోళ్ల గంగారావు, మిట్టపల్లి నాగి, పల్లపు కొండలు, పమ్మి అశోక్, శ్రీరామనేని భాస్కర్ రావు, సూర్యదేవర శ్రీధర్ , కర్నాటి హనుమంతరావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి, చప్పిడి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పణితి సైదులు, దార్నా రాజశేఖర్, తోటకూర వీరబాబు, తోటకూర గోపి, నర్వనేని బుజ్జి, జాలాది రామకృష్ణ, షేక్ పఠాన్, కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టి వెంటనే పూర్తి చేయాలన్నారు. 3 పార్కింగ్ స్థలాలు, మీటింగ్ పాయింట్ లొకేషన్ స్కెచ్ వేయాలని, వీటితో పాటు మొత్తం ప్రదేశం కు సంబంధించి మొత్తం 5 మ్యాపులు సిద్ధం చేయాలని అన్నారు. సభాస్థలి లో రైతులతో మాట్లాడి, హద్దులు సభ అనంతరం తిరిగి పెడతామని హామీ ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ నెల 8 లోపు ల్యాండ్ లెవలింగ్, వాటర్ లాగింగ్ ప్రాంతం క్లియరెన్స్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. హెలీప్యాడ్, సభాస్థలి ఏర్పాట్లు ఈ నెల 12 లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, లైన్ల షిఫ్టింగ్ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అనంతరం వైరా తహసీల్దార్ కార్యాలయంలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల ప్రతి అర్జీని నమోదు చేయాలని, సాయంత్రం 4.00 గంటలకల్లా దరఖాస్తుల అప్డేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన పరిష్కారం చేయాలని, అర్జీ తిరస్కరించిన చోట కారణాలు దరఖాస్తుదారునికి తెలుపాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, వైరా మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ ఫలాలు రైతులకు చేరేలా పటిష్ట చర్యలు

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ఫలాలు సంబంధిత లబ్ధిదారులైన రైతులకు చేరే విధంగా బ్యాంకర్లు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణమాఫీ, ఇందిరా మహిళా శక్తి, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ, 2 లక్షల రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం రెండు విడుతలలో లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేశాయని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 42 వేల 965 మంది రైతులకు దాదాపు 271 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. ప్రభుత్వ రైతుల రుణాలు మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసినందున రుణమాఫీ ఫలాలు సదరు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రుణమాఫీ లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు పూర్తి స్థాయిలో రెన్యూవల్ చేయాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

బ్యాంకుల్లో రుణమాఫీ రైతుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రుణమాఫీ సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు కేంద్రాల ద్వారా రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1864 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి జూన్ చివరి నాటికి 266 కోట్లు, 651 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను దాదాపు 154 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. రైతు రుణమాఫీ ప్రభుత్వం పూర్తి చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న పంట రుణ లక్ష్యాలను నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూలై నాటికి 948 స్వశక్తి సంఘాలకు 81 కోట్ల 25 లక్షలు, మెప్మా కింద 91 సంఘాలకు 10 కోట్ల 63 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. జూలై మాసం చివరి నాటికి నిర్దేశించుకున్న లక్ష్యంలో 60 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల చే వివిధ రకాల వ్యాపార వాణిజ్య యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, దీనికి సంబంధించి బ్యాంకర్లు సంపూర్ణంగా తమ సహకారం అందజేసి అవసరమైన రుణాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది క్రింద రెండవ సారి 8 వేల 368 మందికి పంపిణీ చేశామని, ఆర్.పి లు, బ్యాంకర్లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పీఎం స్వానిధి రెండో విడత కింద తిరిగి చెల్లించిన వారికి మూడవ విడత రుణాలు మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెప్మా ఆర్.పి లు పీఎం స్వానిధి రుణాల మొండి బకాయిల రికవరీ పై శ్రద్ధ వహించాలని అన్నారు.

స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద ఇప్పటి వరకు 84 యూనిట్లకు 1649 కోట్ల రుణాలు మంజూరు చేసి 470 మందికి ఉపాధి కల్పించామని, ముద్రా రుణాల కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2 వేల 145 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 81 లక్షల రుణాలు అందించామని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించే దిశగా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి 13 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

పీఎం విశ్వకర్మ పథకం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారందరికీ పథకం అమలు అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , డి .ఆర్.డి ఓ.రవీందర్ రాథోడ్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ , ఎన్‌పిసిఐ జాయింట్ వెంచర్ రూ.50,000 కోట్లతో రాజస్థాన్ అణు విద్యుత్ ప్లాంట్

**- 19 మెగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**



**జ్యోతి నగర్ ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** గ్రీన్ ఎనర్జీ వైపు దూసుకుపోతున్న ఎన్ టి పి సి అణు విద్యుత్తు ఉత్పత్తికి సమాయత్తమవుతుంది. 2032 నాటికి 60000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ఇప్పటికే సోలార్ విండ్ జల విద్యుత్తు రంగాల్లో ఉత్పాదక సామర్థ్యాన్ని నెల నెలకు పెంచుకుంటూ పోతుంది. ఇదే క్రమంలో అను విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి రాజస్థాన్లో జాయింట్ వెంచర్ చేయనున్న ది. బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా భారత్ స్మాల్ రియాక్టర్ల ఏర్పాటును ఎన్‌టిపిసి పరిశీలిస లిమిటెడ్ లిమిటెడ్ మరియు న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి జాయింట్ వెంచర్ అనుశక్తి విద్యుత్ నిగమ్ ద్వారా, 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాజస్థాన్‌లోని మహి బన్స్వారా అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించాలని యోచిస్తున్నాయి. 2.8 గిగావాట్ల (జిడబ్ల్యూ) సామర్థ్యంతో ఈ ప్రాజెక్టుకు రూ.50,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. మరో రెండు, నాలుగు నెలల్లో శంకుస్థాపన చేస్తామని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒకరు పేర్కొన్నారు. ఎన్టీపీసీ గతంలో 1.4 %+ఔ% సామర్థ్యంతో మధ్యప్రదేశ్‌లోని చుట్కాలో మహి బన్స్వారా ప్రాజెక్ట్ మరియు మరొక అణు ప్లాంట్ అభివృద్ధి కోసం ఎన్ పి సి ఐ తో అనుబంధ జాయింట్ వెంచర్ ఒప్పందంపై సంతకం చేసింది. అయితే, ఎన్పీసీఐఎల్ ఇప్పుడు స్వతంత్రంగా చుట్కా ప్రాజెక్ట్‌ను చేపట్టనుంది. ఎన్టీపీసీ , బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా భారత్ స్మాల్ రియాక్టర్ల స్థాపనను అన్వేషిస్తోంది, 2032 నాటికి 60 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని జోడించాలనే దాని ప్రణాళికకు అనుగుణంగా ఉంది. జాతీయ విద్యుత్ ప్రణాళిక 2032 నాటికి 19.7 వేల మెగావాట్ల అణు సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్టీపీసీ తమిళనాడు, కర్ణాటక, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ మరియు ఇతర రాష్ట్రాల్లో అణు విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధిని పరిశీలిస్తోంది మరియు సంభావ్య సైట్‌లను గుర్తించి అనుమతులు పొందే ప్రక్రియలో ఉంది. గాలి, సోలార్, హైడ్రో, న్యూక్లియర్ ఎనర్జీ మరియు ఇథనాల్ మరియు మిథనాల్ వంటి రసాయనాలతో సహా పునరుత్పాదక ఇంధన వనరులలో విస్తరించింది. తమిళనాడులో 1,000 మెగావాట్ల పంప్‌డ్ స్టోరేజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఏడాది నవంబర్‌లో, తన గ్రీన్ ఆర్మ్, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ని ప్రారంభించాలని భావిస్తోంది, . ఈఐపిఓ నుండి సుమారు 8,000 కోట్ల రూపాయలను సమీకరించాలని యోచిస్తోంది. , ఎన్టీపీసీ తన దిగుమతులను తగ్గించుకునే లక్ష్యంతో మొదటిసారిగా ఒక వాణిజ్య మైనింగ్ కంపెనీ నుండి 1 మిలియన్ టన్నుల బొగ్గు కొనుగోలు కోసం టెండర్‌ను అందజేసింది.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డేలు..

(మొదటి పేజీ తరువాయి)

అర్జీదారుల వినతి పత్రాల సమస్యలు వెంటనే అధికారులు పరిష్కరించాలని తాసిల్దార్ ను ఆదేశించారు మండల కేంద్రాల్లో జరిగే గ్రీవెన్స్ డే ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

ప్రజల ఇబ్బందులను గమనించే మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## విష పురుగు కరిచి ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

వంగర గ్రామానికి చెందిన శరణ్య, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన మౌనిక తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో ఆసుపత్రికి చేరుకున్న వారికి విద్యార్థులను అప్పగించారు. వైద్య సిబ్బంది సూచన మేరకు తల్లితండ్రులు, విద్యార్థినులను అక్కడనుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. గురుకులం ఆవరణంలో గడ్డి, చెత్తా, చెదారం లేకుండా చేయడంతో, రాత్రి వేళల్లో వెలుతురు కోసం లైట్లు బిగించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ వివరించారు.

## పీఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు క్లియరెన్స్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 05 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పీ ఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు సోమవారం క్లియరెన్స్ లభించింది. 37 మంది విశ్వబ్రాహ్మణులు, ఇతర కులాల వారు ఈ పథకంకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో ఆన్లైన్ లో థంబ్ పడక క్లియరెన్స్ లభించలేదు. నూతనంగా విధులలో చేరిన కార్యదర్శి గంగుల సంతోష్ ఆన్లైన్ లో థంబ్ ఒకే కావడంతో దరఖాస్తులకు క్లియరెన్స్ లభించింది. గతంలో పలు పత్రికలలో విశ్వకర్మ కులస్తుల ఇబ్బందుల గురించి వార్తా కథనాలు ప్రచురించి,సమస్య పరిష్కరించిన అధికారులకు, పాత్రికేయులకు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ సేవ తత్వాన్ని అలవరుచుకోవాలి

**-మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి**



**ఠరామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 05 అక్షరం న్యూస్:** ప్రతి ఒక్కరు సేవ తత్వాన్ని అలవర్చుకోవాలని ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కడారి మల్లయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రామగిరి సేవ సమితి సభ్యుల సహకారంతో కడారి మల్లయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని తోటి మానవునికి సేవ చేస్తే ఆ మాదవునికి చేసుకున్నట్లే అని మరియు ప్రతి ఒక్కరి సేవ స్ఫూర్తిని అలవారుచుకొని సేవ మార్గం వైపు నడవాలని అన్నారు.రామగిరి సేవ సమితి సభ్యుల సహకారం మరువ లేనిది అని సేవ చేసే అదృష్టం నాకు దొరికినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.రామగిరి సేవా సమితి సభ్యులు మామిడి హరీష్ కొయ్యడ పరుశురాం,పొట్టాల అంజి,రాజు,అప్పల కుమార్ రొడ్డ వైకుంఠం,కొప్పుల సునీల్ కొప్పుల సంతోష్,బోనాల వెంకటస్వామి,కోలేటి శేఖర్, వేము కనుకయ్య,మెట్టు ప్రభాకర్,ఆర్ల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 05 అక్షరం న్యూస్:** తమ సొంత ఖర్చులతో రోడ్డుకు కంకర చిప్స్ పోసి మరమ్మతులను రేండ్ల కుమారస్వామి శారదలు సోమవారం చేయించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఒకటవ వార్డు పరిధిలో ఉన్నటువంటి ఎస్సీ వాడలో నివాసముంటున్న దివ్యాంగుడైన కడారి లింగయ్య తమ వాడలో ఉన్న రోడ్డు అధ్వానపరిస్థితిని (వాన చినుకు పడితే నడవరాకుండా ఉండడం, చాలాసార్లు క్రింద పడటం జరిగింది.) ఇట్టి విషయాన్ని రేండ్ల శారద కుమారస్వామి గారికి చెప్పిన వెంటనే ఆ వాడను సందర్శించి అక్కడున్న పరిస్థితిని అర్థం చేసుకొని హుటాహుటిన తాత్కాలిక మరమ్మత్తు కోసం చిప్స్ ని పోయించడం జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఏ సమస్యనైనా పరిష్కరించడంలో ముందుంటున్నాడని అభినందించారు.దీనితో పాటుగా అక్కడ ఒక వీధి దీపాన్ని కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వారితో చెప్పడం జరిగింది.

# స్వచ్ఛదనం పచ్చదనం అందరి బాధ్యత





**- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి**

ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 05(అక్షరం న్యూస్) గ్రామాలలో స్వచ్ఛతనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జెడ్పి డిప్యూటీ సీఈవో సంధ్యారాణి ని నియమించారు ఈ సందర్భంగా సోమవారం స్వచ్ఛ దనం పచ్ఛధనం కార్యక్రమం పాల్గొని మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి మోడల్ స్కూల్ కస్తూర్బా పాఠశాల బీసీ హాస్టల్ అదేవిధంగా సెగ్రేషన్ షెడ్ ను సందర్శించారు కళాశాలలో ఉన్న పరిసరాలను విద్యార్థులకు ఉన్నటువంటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఐదు రోజులు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పూర్తి విజయవంతం చేయడానికి ప్రతి విద్యార్థికి ప్రతి పౌరుడికి బాధ్యత అని అన్నారు ఈ ఈ కార్యక్రమాన్ని ఒక మహా ఉద్యమంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాధ్యత అధికంగా వ్యవహరించాలని అన్నారు గ్రామంలో పచ్చదనం ప్రకృతి ధనం అని అన్నారు ఐదు రోజులపాటు ప్రతి అధికారి ప్రతి గ్రామంలో కార్యక్రమం నిర్వహించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీఓ షాబీర్ బాషా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...






- **మురుగునీటీ నిల్వ లేకుండా తొలగించాలి...**
- **దోమలు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...**
- **కాచి చల్లార్చిన నీటిని తాగాలి...**
- **వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి...**
- **డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ వైద్యాధికారి...**

**మహబూబాబాద్/గార్ల/ఆగష్టు5/అక్షరం న్యూస్:** ప్రజలు విషజ్వరాలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, మురుగునీటీ నిల్వను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలలో విషజ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరణతో పాటు పాటు మందుల పంపిణి కూడచేసారు.వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆర్యోగ సమస్యల పారష్కారంతో పాటు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా వందకు పైన ప్రజలు హాజర్కెనారు , అందులో ముఖ్యంగా గ్రామంలో 12 మంది జ్వరాలతో, ముగ్గురు విరోచనాలతో, మిగత వారు ఒళ్లు, కీళ్ల నొప్పులు, బిపి, సూగరు, చిన్న చిన్న పిల్లల సమస్యలు, మహిళల సమస్యలతో బాధపడుతున్న వారిని పరిక్షలు నిర్వహించిన అనంతరం బి ఎస్, ఆర్ డి టి పరిక్షలు 12 మందికి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి గార్ల మండల సివిల్ ఆసుపత్రులకు సిఫార్సులు చేయటం జరిగిందని వైద్య సిబ్బంది తేలిపారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ,డెంగీ, మలేరియ, టైఫాయిడ్, చికున్ గున్య,విరేచనాలు, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలకు ముఖ్య కారణం ఈగలు, దోమలు , కావున ముఖ్యంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, నీటి నిల్వలు లేకుండ చేసుకోవడంతో పాటు దోమలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మన అందరి ఉందని, కాచి చల్లార్చిన నీటితో పాటు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్, కొమర్రాజు జగదీష్,బాధవత్ రవి,రామగిరి శ్రీను,సి హెచ్ ఓ సక్కుబాయి,సూపర్వైజర్స్ ఇస్మాయిల్,వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ రత్నాకర్,లలిత, రజిత,నందిని,దివ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో చిన్నారులకి అన్నదానం, 75 కేజీల బియ్యం అందజేత..



**జ్యోతి నగర్ ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** విలేజ్ రామగుండం ప్రాంతానికి చెందిన భాగ్యనగరపు రాజాబాబు (వృత్తిరిత్యా ఆస్ట్రేలియాలో స్థిరపడ్డా), మిత్రులంతా కలిసి స్నేహితుల దినోత్సవం సంధర్భంగా వారి జన్మదినాన్ని సోమవారం స్థానిక తభితా ఆశ్రమంలోని చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు.. వారి పుట్టినరోజు సందర్భంగా గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రామగుండంలోని తబిత ఆశ్రమ పిల్లలకు 75 కేజీల బియ్యాన్ని అందజేసి, బిజెపి నేత కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, వారి చేతుల మీదుగా ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ. రాజబాబు పుట్టిన ప్రాంతానికి, సమాజానికి సేవ చేయాలనే దృఢ సంకల్పం కలిగి ఉన్న వ్యక్తి అన్నారు.వారు గొప్ప గొప్ప సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం అభినందనీయమని, హర్షనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని వారి మిత్రుడు కందుల పోచం బాల్య మిత్రులతో కలిసి ఆశ్రమంలో నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో మహ్మద్ సలీం, కందుల సత్యనారాయణ , తూల రాజనర్సయ్య, నర్సింగరావు, రాపోలు రవీందర్ రావు, కలవేణి మల్లేశం, జోసెఫ్, శేషు,అల్లేపు సారయ్య,చిలువేరు కుమార్,శ్రీకాంత్,ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ






**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు5/అక్షరం న్యూస్:** కేరళ రాష్ట్రంలో, వయనాడ్ జిల్లాలో వరదల కారణంగా కొండచర్యలు చీలి వందలాదిమంది మృత్యువాత పడ్డారని, నిరాశ్రయులైన ప్రజలను ఆదుకోవడానికి మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. అనంతరం కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంత విపత్తు జరిగిన కూడా కేంద్రప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. మానవతా దృక్పథంతో అందరు వరద బాధితులకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

# జాతీయస్థాయి పరీక్షలకు విద్యార్థులను సన్నదం





**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 05(అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఓదెల శ్రీరాంపూర్ పెద్దపల్లి మండలాల. తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ అధ్యక్షతతో తెలుగు భాష ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం పద్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ చివరలో జరిగే జాతీయస్థాయి సాధన పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలియజేశారు. జాతీయస్థాయి సాధన సర్వే గురించి పానెల్ బోర్డు ద్వారా ఆరు మరియు తొమ్మిదవ తరగతి తెలుగు భాష లో నమూనా పరీక్ష పత్రాలను ఆర్పీలు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో సమావేశానికి ఏ షేక్ ఎం ఓ హాజరై, ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి మరియు జాతీయ సాధన సర్వే పై అవగాహన కలిగించి తగిన సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో కే తిరుపతి వి వాసంతి ఆర్పీలు, ఉపాధ్యాయులు, ఓంకార్, రజిత సిఆర్పిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ మంత్రులు అవగాహనతో మాట్లాడాలి

**- అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే విజయరామరావు**




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 05 అక్షరం న్యూస్ :** మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో పత్రిక మీడియా సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం కట్టింది పగుళ్లు వచ్చింది బిఆర్ఎస్ హాయాంలోనే అన్నారు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పోయి సెల్ఫీలు దిగి ఫోటోలకు ఫోజులిచ్చి వచ్చాడని మేడిగడ్డ అన్నారం సుందిళ్లలో నీళ్లు నిలువ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా అని ఎద్దేవా చేశారు

లక్ష కోట్లు అడ్డంగా దోచి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే పగుళ్లు వచ్చాయని బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్ శ్రీశైలం పులిచింతల నిజాంసాగర్ శ్రీరాంసాగర్ ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదని ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని దోచిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని అన్నారు కేటీఆర్ హరీష్ రావు బావ బామ్మర్ది ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని అన్నారు శ్రీరాంసాగర్‌లో ఇప్పటికే 40టీఎంసీలు పైగా నీళ్లు వచ్చాయని మరో 35టీఎంసీల నీళ్లు వస్తే దిగువనున్న అన్ని ప్రాజెక్టులు నిండుతాయని తెలియజేశారు మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల వల్ల మరో 2 3రోజుల్లో గోదావరికి పెద్ద ఎత్తున వరద రాబోతుందని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వారం పదిరోజుల్లో పూర్తిగా నిండుతుందని అన్నారు

గతంలో కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లను మళ్లీ సముద్రంలోకి వదిలారని ఇంజనీర్ల సూచనల మేరకే మా ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు ఉమ్మడి కరీంనగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని మల్లన్నసాగర్ కోసం కెసిఆర్ హరీష్ రావు ఉమ్మడి కరీంనగర్ పొట్టకొట్టారని ఆరోపించారు మూడేళ్లలో కాళేశ్వరం నుంచి 90టీఎంసీల నీళ్లు ఎత్తిపోసి మళ్లీ 40టీఎంసీలు సముద్రంలోకి వదిలారని కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాల ఆయకట్టు అని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని అన్నారు పదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారని అందుకే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని బిఆర్ఎస్ కు గుర్తుచేశారు గంగుల కమలాకర్ లాంటి వాళ్లు చౌకబారు మాటలు బంద్ చేయాలన్నారు రుణమాఫీపైన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పదేళ్ల కాలంలో ఎగ్గొట్టిన రుణమాఫీ కోసం బీఆర్ఎస్ భవన్‌లో హెల్ప్‌లైన్లు పెట్టాలన్నారు వడ్డీతో సహా ఇప్పుడు రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతోందని అన్నారు రైతులకు కాంగ్రెస్ హయాంలో మాత్రమే సంపూర్ణ రుణమాఫీ జరుగుతుందని తెలిపారు రుణమాఫీ ఒక చరిత్ర అని రుణమాఫీ వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పైన అని కొనియాడారు వ్యవసాయం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ 72వేల కోట్లను కేటాయించడం జరిగిందని రైతుభరోసాతో పాటు పంటల బీమా కూడా అమలు ప్రభుత్వం అమలు చేస్తుందని సన్న వడ్లకు క్వింటాలకి రూ.500బోనస్ చెల్లిస్తామని విజయరమణారావు తెలిపారు బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని అసెంబ్లీ సీఎల్పీ పత్రిక సమావేశంలో తెలిపారు.

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రానికి కత్తెరలు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 5 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అంబేద్కర్ నగర్ లో ఉచిత కుట్టుమిషన్ మూడవ బ్యాచ్ రేండ్ల వెంకటయ్య స్మారకార్థం రేండ్ల శారద కుమార్ స్వామి దంపతుల ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కల్పించి అనంతరం వారికి కత్తెరలను అందజేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగు వేయాలని అభిప్రాయపడ్డారు. మరిన్ని కోర్సులను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని. ప్రతి ఒక్క మహిళ ఆదాయం సమకూర్చుకునే విధంగా తన వంతుగా కృషి చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. మహిళలు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేండ్ల మధుసూదన్, రౌతు శివ పటేల్, కొప్పుల రాజమొగిలి, బూస జగన్, బొద్దుల రవీందర్, సైండ్ల నారాయణా, బూడిద సంపత్ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ తీర్పు బీజేపీ కుట్ర

**- మాలమహానాడు ఆఫ్ ఇండియాజాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి**



**జ్యోతి నగర్ ఆగస్టు 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర కార్యదర్శి గంట బబిత అధ్యక్షతన గోదావరి ఖని పట్టణం లోని అధిత్య హొటల్ లో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశం నాకు ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును మాల మహానాడు ఆఫ్ ఇండియా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. హాలో మాల చలో ఢిల్లీ ఆగస్టు 11, 12 తేదీలలో జంతర్ మంతర్ లో ఆందోళన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేయడానికి వేలాదిమంది కదలి రావాలని మాల మాల ఉపకులాలకు అంబేద్కర్ వాదులకు డాక్టర్ పసుల రామ్మూర్తి పిలుపునిచ్చారు.. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై 9 మంది జడ్జిలచే అప్పీలు కు వెళతామని అన్నారు.. ఏడుగురు జడ్జీలతోని ఇచ్చిన తీర్పును 341 ఆర్టికల్ ను మర్చిపోవడం భావ్యం కాదన్నారు. క్రిమిలేయర్ పద్ధతి ఎస్సీ వర్గీకరణలో చూపించడం మన వాదానికి రిజర్వేషన్ రద్దుకు అనుకూలంగా ఉందని మండిపడ్డారు... ఈ కార్యక్రమంలో జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ కుమార్. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆరే దేవకర్ణ. సీనియర్ నాయకులు ఏరుకల లక్ష్మణరావు . రామగుండం నియోజకవర్గం అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాదుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- ఏడీపీహెచ్ ఓ డాక్టర్ మల్లీఖార్జున్ రావు**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 5:** సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మల్లీఖార్జున్ రావు అన్నారు. మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సోమవారం సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండ ప్రజలను చైతన్యపరుస్తు అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకత గురించి వైద్య సిబ్బందికి వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో పీహెచ్సీ ఇన్చార్జీ వైద్యాదికారి నస్రీన్, సీహెచ్ ఓ సీనారాణి, సూపర్వైజర్ బిక్కునాయక్, ఫార్మాసిస్టు కల్పన, ఏఎన్ఎం రజిత, ఉదయకు మార్ తదితరులు పాల్గొన్నారు.

